క్లుప్తంగా

వలంటీర్లకు నియామక పత్రాలు



నియామక పత్రాలు చూపుతున్న వలంటీర్లు

గంగవరం: మండలంలో నూతనంగా నియమించిన గ్రామ వలంటీర్లకు నియామకపత్రాలను ఎంపీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న ఆరు పోస్టులకు ఇదివరకే దరఖాస్తులు స్వీకరించి ఇంటర్వ్యూలు పూర్తి చేశారు. నూతనంగా ఎంపిక చేసిన అభ్యర్థులకు నియామకపత్రాలను ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు. జెడ్పీటీసీ పార్వతి, ఎంపీడీఓ శివప్రసాద్, ఎంపీటీసీ లేఖ్య, నేతలు చంద్రప్ప పాల్గొన్నారు.

జనుము, జీలుగ విత్తనాల పంపిణీ



విత్తనాలను పంపిణీ చేస్తున్న ఏఓ నాగరాజు

గుడుపల్లె: భూములు సారవంతం చేసుకోవడానికి రైతులకు 50 శాతం రాయితీలతో జనుము జీలుగ విత్తనాలు రైతులకు వ్యవసాయశాఖ అధికారి నాగరాజు మంగళవారం స్థానిక రైతు భరోసా కేంద్రాల్లో పంపిణీ చేశారు. మండలంలోని 18 రైతు భరోసా కేంద్రాలలో రాయితీతో జనుము జీలుగ వత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్నరాయన్ పాల్గొన్నారు.

జల కాలుష్యంతో చేపల మృతి

శాంతిపురం: పాలారునదిలో నీరు కలుషితం కావడంతో నదిలోని చేపలు మృత్యువాత పడ్డాయి. దండికుప్పం పంచాయతీలోని నల్లరాళ్లపల్లి వద్ద పాలారు నదిపై ఉన్న చెక్‌డ్యాంలో చేపలు చనిపోయి నీటిపై తేలాయి. పది టన్నుల చేపలు చనిపోయాయని స్థానికులు చెబుతున్నారు. మూడు రోజులుగా కురిసిన వర్షాలతో పాలారు నదిలో ఓ మోస్తరు నీరు పారుతోంది. దీంతో శాంతిపురం వద్ద నదిలో వేసిన వ్యర్థాలు, గ్రామం నుంచి వచ్చే మురుగు ప్రవాహంలో కొట్టుకొచ్చాయి. నల్లరాళ్లపల్లి వద్ద నదిపై ఉన్న తొలి చెక్‌డ్యాంకు ఇవి చేరడంతో కాలుష్యానికి చేపలు చనిపోయాయి. అధికారులు స్పందించి పాలారు నది కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కురబ కులస్తులకు చంద్రబాబు చేసింది శూన్యం



మాట్లాడుతున్న జబ్బుల శ్రీనివాసులు

కుప్పం: నియోజకవర్గంలో మూడవ స్థానంలో ఉన్న కురబ కులస్తులకు చంద్రబాబు చేసింది శూన్యమని రాష్ట్ర కురబ కుల సంఘ నాయకుడు జబ్బుల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కుప్పం ప్రెస్‌క్లబ్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 40 వేల మంది కురుబ కులస్తులు ఉన్నా కుప్పంలో చంద్రబాబు కమ్యూనిటీ హాల్ నిర్మించలేదని విమర్శించారు. అర్ధంతరంగా ఆగిన కురుబ కులస్తుల కమ్యూనిటీ హాల్ పూర్తి చేసేందుకు తన వంతు సాయంగా రూ.లక్ష విరాళంగా ప్రకటించారు. కురుబ కుల సంఘ నేతలు పాల్గొన్నారు.

ఎన్‌ఓసీ రద్దు



సుధీర్

కుప్పం: మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ మీటర్ల కోసం వినియోగదారులకు అవసరమైన ఎన్‌ఓసీని రద్దు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ ప్రకటించారు. నివాస గృహాలకు విద్యుత్ మీటర్లు పొందాలంటే మున్సిపల్ కార్యాలయంలో ఎన్‌ఓసీ సర్టిఫికెట్‌ను తీసుకోవాల్సి ఉంది. దీని కోసం మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి ఉండేది. కాగా, ఈ సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ ఎన్‌ఓసీ రద్దు చేస్తున్నట్లు చెప్పారు. మీటర్లు కావాల్సిన వినియోగదారులు తమ ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లించి రశీదులు తీసుకెళ్లి రెస్కో కార్యాలయంలో సంప్రదిస్తే విద్యుత్ మీటర్లు ఇస్తారని చెప్పారు.


వైభవంగా పుష్పపల్లకి



పుష్పపల్లకిలో స్వామివారు

బైరెడ్డిపల్లె: మండలంలోని పట్నపల్లె సమీపంలో వెలసిన కల్యాణ వెంకటరమణస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి పుష్పపల్లకిని వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

‘జగనన్నకు చెబుదాం’ ఓ వరం



మాట్లాడుతున్న ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప

బైరెడ్డిపల్లె: ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప పేర్కొన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ‘జగనన్నకు చెబుదాం’ అనే కార్యక్రమం ప్రారంభించడం సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో కలిసి టెలికాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పరిష్కారం కాని సమస్యలు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సర్వీసులకు సంబంధించిన అంశాలపై నేరుగా 1092 నంబరుకు ఫిర్యాదు చేస్తే సీఎం కార్యాలయానికి కనెక్ట్ అవుతుందన్నారు. దీంతో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీఓ రాజేంద్రబాలాజి పాల్గొన్నారు.

గంగవరం: జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ పార్వతి పేర్కొన్నారు. మంగళవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన నేపథ్యంలో గంగవరం ఎంపీడీఓ కార్యాలయంలో పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఎంపీడీఓ శివప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే

పెద్దపంజాణి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెపుదాం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి అన్నారు. మంగళవారం రాజుపల్లిలో సచివాలయ సిబ్బందితో కలిసి జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించిన కార్యక్రమాన్ని లైవ్‌లో వీక్షించారు. అదేవిధంగా ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ హనుమంతు, ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్, ఎస్‌ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం ప్రారంభోత్సవంలో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపీడీఓ రమణ తెలిపారు.



గంగవరంలో..



గుడుపల్లెలో..



పెద్దపంజాణిలో..

అవగాహన కల్పించడమే ధ్యేయం



చౌడేపల్లెలో ప్రజాప్రతినిధులకు సూచనలిస్తున్న పెద్దిరెడ్డి

చౌడేపల్లె: జగనన్న సంక్షేమ పథకాలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు సమన్వయంతో గ్రామస్థాయి నుంచి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి సూచించారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వలంటీర్లు, అధికారులు కలిసి ప్రభుత్వం చేసిన లబ్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి, సచివాలయ మండల కన్వీనర్ రుక్మిణమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కల్యాణ్‌భరత్, సర్పంచుల సంఘ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, అంజిబాబు, రెడ్డిప్రకాష్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. అనంతరం జగనన్నకు చెబుదాం లైవ్ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు,అధికారులు మంగళవారంవీక్షించారు. ఎంపీడీఓ సుధాకర్ పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక ఆధార్ శిబిరం

సోమల: మండలంలోని 81 చిన్న ఉప్పరపల్లె పంచాయతీ వినాయకపురం ఎస్టీ కాలనీలో నేడు బుధవారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ నాగరాజ మంగళవారం తెలిపారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ప్రత్యేక పశు వైద్యశిబిరం,హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామని తెలిపారు.

నేడే పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ టెస్ట్

పలమనేరు: పట్టణంలో నేడు పాలిటెక్నిక్ ప్రవేశపరీక్ష జరగనుంది. పట్టణంలోని కోర్టు పక్కన మహిళా పాలిటెక్నిక్, గుడియాత్తం రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పట్టణంలోని బాలికోన్నత పాఠశాల, మదనపల్లి రోడ్డులోని మదర్‌థెరిసా ఇంజినీరింగ్ కళాశాల సెంటర్లలో పరీక్ష జరగనుందని పాలిసెట్ కోఆర్డినేటర్ మహమూద్ మంగళవారం తెలిపారు. ఈ పరీక్షకు రెండు వేలమంది హాజరుకానున్నట్లు పరీక్ష రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అవసరమైన ఏర్పాట్లను చేపట్టినట్లు పేర్కొన్నారు. పరీక్ష నేటి ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటదాకా ఉంటుందన్నారు. అయితే విద్యార్థులు గంట ముందుగా సంబంధిత సెంటర్లకు చేరుకోవాలని సూచించారు.

కూలీల సంఖ్య పెంచాలి

పులిచెర్ల(కల్లూరు): ఉపాధి పథకంలో జరుగుతున్న పనులకు సంబంధించి పనుల వద్ద కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీఓ సుగుణమ్మ తెలిపారు. మంగళవారం వెంకటదాసరపల్లెలో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఈసీ క్రిష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ దామోదరరెడ్డి పాల్గొన్నారు.

రొంపిచెర్లకు చేరిన సబ్సిడీ వేరుశనగ

రొంపిచెర్ల: ఖరీఫ్ సీజన్‌లో రైతులకు పంపిణీ చేస్తున్న సబ్సిడీ వేరుశనగ కాయలు రొంపిచెర్ల మండలానికి చేరాయి. మండలానికి 1,095 క్వింటాళ్ల విత్తనకాయలను మంజూరు చేశారని ఏఓ సుధారాణి తెలిపారు. త్వరలోనే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతులకు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

పనుల పరిశీలన

రొంపిచెర్ల: రొంపిచెర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మినరల్ వాటర్ ప్లాంటు పనులను సర్పంచ్ ఇబ్రహీంఖాన్ మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజ, వైఎస్సార్‌సీపీ నేతలు కరీముల్లా, చిన్న నాగరాజ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మద్దతు ఇవ్వకుంటే గుణపాఠం

పుంగనూరు: ఎస్సీ వర్గీకరణకు బీఎస్పీ అధినేత మాయావతి మద్దతు ఇవ్వకుంటే గుణపాఠం నేర్పుతామని ఎంఆర్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు నరసింహులు హెచ్చరించారు. మంగళవారం ఆయన ఆ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నేతలు వెంకట్రమణ, సుబ్రమణ్యం, సురేష్, వాలెప్ప, మొగిలిశ్వర, సోమశేఖర్, మురళి, మణి పాల్గొన్నారు.

కారు చోరీపై ఫిర్యాదు

సోమల: కారు చోరీపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌చార్జ్ ఎస్‌ఐ మారుతి మంగళవారం తెలిపారు. పాదలగుంటపల్లె పంచాయతీ వడ్డిపల్లెకు చెందిన రవీంద్రబాబు ఈనెల 7న ఇంటి వద్ద పార్క్ చేశాడు. ఇంట్లో నిద్రిస్తుండగా ఎవరో గుర్తు తెలియని దొంగలు కారును చోరీ చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ముత్యాలమ్మ జాతర చాటింపు

రొంపిచెర్ల: రొంపిచెర్ల గ్రామ పంచాయతీలోని ముత్యాలమ్మ జాతరకు మంగళవారం చాటింపు వేసినట్లు ఆలయ పూజారి గుణశేఖర్ తెలిపారు. ఉదయం అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి కలశాన్ని గ్రామ ఊరేగింపు చేశారు. మంగళవారం రాత్రి పురవీధులలో అమ్మవారిని ఊరేగించారు. భక్తులు అమ్మవారికి పొంగళ్లు పెట్టుకోవాలని కోరారు.

గంగమ్మకు పసుపు నీళ్లతో అభిషేకం



కలశాలతో ప్రదర్శనగా వస్తున్న మహిళలు

పలమనేరు: ఈనెల 14 నుంచి జరగనున్న పలమనేరు గంగమ్మ జాతర సందర్భంగా పట్టణంలోని గాండ్ల కులస్థులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు మంగళవారం జరిగాయి. స్థానిక పాతపేట వేణుగోపాలస్వామి ఆలయం నుంచి పెద్దసంఖ్యలో మహిళలు పసుపునీళ్ల కలశాలను తీసుకుని ప్రదర్శనగా మేళతాళాలు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ భక్తిశ్రద్ధలతో మారెమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి ఆపై గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. కలశాలలో తెచ్చిన పసుపునీళ్లతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గాండ్ల కుల సంఘ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గాండ్ల సంఘ జిల్లా అధ్యక్షుడు భూపేష్ గోపీనాథ్, స్థానిక సంఘ అధ్యక్షుడు ఆర్ రాజేంద్రన్, కుట్టి, కోదండరామయ్య, టీకే షణ్ముగం, ఆలయ చైర్మన్ కందల నరేష్ పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి



సదుంలో..

సదుం: గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని చెరుకువారిపల్లె పీహెచ్‌సీ డాక్టర్ గిరీషా తెలిపారు. పీహెచ్‌సీలో మంగళవారం ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు పరీక్షలు చేసి అవగాహన కల్పించారు. సిబ్బంది ఉదయభాస్కర్, నీలకంఠ, జానకి పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: తీర్థం పీహెచ్‌సీ ఆవరణలో మంగళవారం ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి అరుణ్‌కుమార్ పాల్గొన్నారు. బైరెడ్డిపల్లె పీహెచ్‌సీ ఆరోగ్యకేంద్రం వద్ద మహతీ ఫౌండేషన్ నిర్వాహకులు గర్భిణులకు పాలు, పండ్లు, ఆహార పదార్థాలందజేశారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రాజా, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సీహెచ్‌ఓ కాంతమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లెలో..



రొంపిచెర్లలో..

గంగమ్మకు ప్రత్యేక పూజలు

పులిచెర్ల(కల్లూరు): గంగజాతర సందర్భంగా పులిచెర్లలోని నడివీధి గంగమ్మకు తొలిరోజు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించారు. ఉదయం నుంచి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అర్చకులు అందజేశారు.

మంత్రి పర్యటనను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న నాగభూషణం, పక్కన అలీమ్‌బాషా

పుంగనూరు: రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం పట్టణంలో పర్యటిస్తారని, ఆయన పర్యటనను జయప్రదం చేయాలని రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం కోరారు. మంగళవారం మున్సిపాలిటీలో చైర్మన్ అలీమ్‌బాషాతో కలిసి పార్టీ నాయకులు, గృహసారథులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు సీఆర్.లలిత, నాగేంద్ర, వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సుకు మంత్రి పెద్దిరెడ్డి..

చౌడేపల్లె: ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు సంక్షేమ పథకాలపై అవగాహన కోసం నిర్వహిస్తున్న అవగాహన సదస్సుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరుకానున్నట్లు వైఎస్సార్‌సీపీ శ్రేణులు తెలిపారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, వలంటీర్లు విజయవంతం చేయాలని కోరారు.

వివక్షకు తావులేనిదే మా ప్రభుత్వం



బుక్‌లెట్ ఇస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

• ఎమ్మెల్యే వెంకటేగౌడ

వి.కోట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో లంచాలు, వివక్షకు తావులేదని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మంగళవారం కుంబార్లపల్లి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు. వారు గడప గడపకు వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా తెలిపితే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామస్తులు వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలు పరిష్కరించడానికే గడప గడప కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజాసేవకే అంకితమైనట్లు అన్నారు. మళ్లీ జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలను వారు కోరారు

జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని వీక్షించిన ఎమ్మెల్యే..

మంగళవారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెంకటేగౌడ కుంబార్లపల్లి సచివాలయంలో వీక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్‌రెడ్డి, డాక్టర్ తమీమ్‌ఖాన్, సర్పంచ్ సుభాష్, సింగిల్‌విండో ప్రెసిడెంట్ శ్రీరాములురెడ్డి, ఎంపీటీసీ మురుగేష్, నేతలు సురేంద్రగౌడ్, అయ్యత్‌బాషా, బాబు, మణి, దామోదరం, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే..

గంగవరం: నల్లసానిపల్లిలో మంగళవారం జరిగిన గంగజాతరలో ఎమ్మెల్యే వెంకటేగౌడ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. మండల పార్టీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నేతలు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా జీవించాలనేదే మా తపన

– సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవరావు



మాట్లాడుతున్న జడ్జి వాసుదేవరావు, న్యాయమూర్తులు కార్తీక్, సింధు

పుంగనూరు: సమాజంలోని ప్రతిఒక్కరూ కక్షలు, కార్పణ్యాలతో అశాంతితో జీవించకుండా అందరూ స్నేహపూర్వకంగా జీవించాలనేదే మా తపన అని, ఇందుకోసం లోక్‌అదాలత్‌ను వేదిక చేసుకోండి, మీ సమస్యలు పరిష్కరిస్తాం అంటూ సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సర్వీసస్ అథారిటీ చైర్మన్ వాసుదేవరావు అన్నారు. మంగళవారం కోర్టు ఆవరణలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కార్తీక్, అడిషినల్ జూనియర్ సివిల్‌జడ్జి సింధుతో కలిసి న్యాయవాదులు, కక్షిదారుల సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తి వాసుదేవరావు మాట్లాడుతూ సమస్యలను ప్రజలు పెంచుకుంటూ దావాలు దాఖలు చేసి సమస్యలను జటిలం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించుకునేందుకు తొలుత మధ్యవర్తిత్వం నిర్వహించుకుంటే దీని ద్వారా సమస్యలు మటుమాయమవుతాయన్నారు. అవసరమనిపిస్తే తప్ప కోర్టుల్లో కేసులు దాఖలు చేసుకుని కాలాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దని సూచించారు. కోర్టు కేసులను కూడా పెద్ద మనుషులతో చర్చించుకుని ఇరువర్గాలు పరిష్కరించుకుంటే కుటుంబాల మధ్య మైత్రి సంబంధాలు బలపడతాయని తెలిపారు. ఇలాంటి వాటిని పరిష్కరించేందుకు ఈనెల 13న జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తున్నామని, అందులో సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు గల్లా శివశంకర్‌నాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాసరావు

కుప్పం: ఈనెల 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కుప్పం కోర్టు ప్రాగణంలో బార్ అసోసియేషన్ వారితో సమావేశం నిర్వహించారు. దీర్ఘకాలికంగా ఉన్న కేసుల కక్షిదారులకు రాజీయే రాజమార్గమని అవగాహన కల్పించాలని న్యాయవాదులకు సూచించారు. కుప్పం కోర్టు పరిధిలోని సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

టీబీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ



గంగవరం: పంపిణీ చేసిన పౌష్టికాహారం

పలమనేరు: టీబీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం స్థానిక పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో మంగళవారం జరిగింది. వీరికి ఆరునెలల పాటు పౌష్టికాహారాన్ని అందించే క్రమంలో భాగంగా కందిపప్పు, గోధుమపిండి, శనగలు, కోడిగ్రుడ్లను అందజేశారు. దీంతో పాటు గొడుగులు, టర్కీ టవళ్లు, నీటి క్యాన్లను సైతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాతలు సీతారామయ్య, శేగు నరసింహులు శెట్టి, నాగరాజు, పీపీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రమణ్యం పిళ్లై, పోలీసు నరసింహులు, ఎన్జీఓ అధ్యక్షుడు ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: మండలంలో టీబీ బాధితులకు పలమనేరు పరిరక్షణ ఆధ్వర్యంలో పోషకాహారాన్ని మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో శేషు రాఘవయ్య, ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ పార్వతి పాల్గొన్నారు.



పలమనేరులో పౌష్టికాహారం పంపిణీ

సోమలలో మంత్రి పెద్దిరెడ్డి పర్యటన రేపు

సోమల: మండలంలో గురువారం ఉదయం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంగాధరం తెలిపారు. వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, సంఘమిత్రలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారని వెల్లడించారు. అనంతరం సోమల హైస్కూల్ గ్రౌండులో మంత్రి పాల్గొనే సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఎంపీపీ ఈశ్వరయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, నేతలు అమాస మోహన్, నాగేశ్వరరావు, వరదం రమణ, సాంబయ్య, రమణయ్య, ఎంపీడీఓ నాగరాజ, ఏపీఓ దినకర్ బాబు పాల్గొన్నారు.